క్లుప్తంగా

పంచాయితీల పేరిట దందా

నర్సంపేట : బాధితుల సమస్యలను ఆసరా చేసుకొని కొన్ని గ్రామాల్లో ఎలాంటి పంచాయితీలు అయినా సరే(కుటుంబ, భూమి, ఆస్తి, కుల, ప్రేమ, పెళ్లి వ్యవహారంలో, మద్యం మత్తులో జరిగే గొడవలు, తదితర పంచాయితీల్లో) డిపాజిట్ల పేరిట పంచాయితీ పెద్దలు డబ్బులు దండుకుంటున్నారని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేరుగు శివకోటియాదవ్ ఆరోపించారు. ఈ మేరకు పట్టణంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పంచాయితీ పెద్దలు ఇరుపక్షాల నుంచి డబ్బులు దండుకుంటూ కాలయాపన చేస్తూ అక్రమ సంపాదనకు పాల్పడు తున్నారన్నారు.

ఆర్థికసాయం



దుగ్గొండి : మండలంలోని మైసంపల్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ జట్టి ఇందిర భర్త స్వామి వారంరోజుల క్రితం మృతి చెందాడు. కాగా మృతుడి భార్య ఇందిరను ఆమె చిన్ననాటి మిత్రులు బుధవారం పరామర్శించారు. అనంతరం రూ.20వేల నగదు అందించి అండగా నిలిచారు. మంగ రాజన్న, మాచర్ల దేవేందర్, రామస్వామి, పెరుమాండ్ల వెంకట్, దామోదర్‌రెడ్డి, రమేష్, రాజేందర్, అశోక్, సదానందం, మహేందర్, కంది సరళ, పావుశెట్టి శ్రీధర్, సంతోష్ పాల్గొన్నారు.

ఘనంగా మడేలయ్యకు పూజలు



చెన్నారావుపేట : మండలంలోని జల్లి గ్రామంలో బుధవారం రజకులు మడేలయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు చాగంటి రాజు,సంగెం రాంచంద్రు, సంగెం రమేష్, వెంకన్న, అశోక్, చాగంటి శివకోటి, సంగెం కొమ్మాలు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన పర్కాల వెంకటయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అరూరి రమేష్ బుధవారం పరామర్శించారు. అనంతరం వెంకటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తూళ్ల కుమారస్వామి, సిలువేరు కుమారస్వామి, సుంకరి సాంబయ్య తదితరులు ఉన్నారు.

కార్మికులకు ఉచితశిక్షణ



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరం 15వ డివిజన్ మొగిలిచర్ల(రెడ్డిపాలెం) రైతు వేదిక వద్ద కార్మిక శాఖ ఆధ్వర్యంలో బుధవారం భవన నిర్మాణ కార్మికులకు నైపుణ్యాభివృద్ధిపై ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 15 రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో మెషిన్, బిల్డింగ్ వర్కర్, మార్బుల్, గ్రానైట్ టైల్ ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్‌పై శిక్షణ ఇస్తున్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ట్రెయినింగ్ సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్ డి.గోపాల్, ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



నర్సంపేట /నర్సంపేట రూరల్ : విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు గుర్రం అజయ్, దిడ్డి పార్థసారధి, నరేష్, పైసా గణేష్, సందీప్, బొట్ల నరేష్, డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌లో భాగంగా నర్సంపేట మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలను బుధవారం బంద్ చేశారు. నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామ శివారు బాలాజీ ఇంటర్ కళాశాల ఎదురుగా నర్సంపేట-వరంగల్ ప్రధాన రహదారిపై వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, యూఎస్ఎఫ్ఐ, ఏబీఎస్ఎఫ్, ఏఐఎస్‌బీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వర్ధన్నపేట: రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



దుగ్గొండి: తొగర్రాయిలో..



రాయపర్తిలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ భగ్గు..

గీసుకొండ : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్‌పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండలంలోని వరంగల్-నర్సంపేట రహదారి కొనాయమాకుల, గొర్రెకుంట క్రాస్‌రోడ్డులో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ధర్నా చేపట్టారు. అనంతరం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి 24 గంటల ఉచిత విద్యుత్‌ను ఎత్తివేసేందుకు కాంగ్రెస్ కుట్రపన్నుతోందని ఆందోళన చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, సర్పంచ్‌లు దోలె రాధబాయిచిన్ని, దౌడు బాబు, పీఏసీఎస్ చైర్మన్ రడం శ్రీధర్, సిరిసె శ్రీకాంత్, కోట ప్రమోద్, పసుల రాజేందర్, లడే సంతోష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నర్సంపేట రూరల్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ విమర్శించారు. నర్సంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మలను దహనం చేశారు.

వర్ధన్నపేటలో..

వర్ధన్నపేట : టీపీసీసీ అధ్యక్షుడి వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్ బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, నాయకులు అన్నమనేని అప్పారావు, ఆంగోత్ అరుణ, ఎలేందర్‌రెడ్డి, స్వామిరాయుడు, గోపాల్‌రావు, మోహన్‌రావు, పులి శ్రీనివాస్, పాలకుర్తి సారంగపాణి, సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, పొనుగోటి బాస్కర్‌రావు, సుంకరి సాంబయ్య, తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, తిరుపతి సురేష్, ఐత ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



గీసుకొండ: గొర్రెకుంట క్రాస్‌రోడ్డు వద్ద..

సంగెంలో..

సంగెం : టీపీసీసీ అధ్యక్షుడు పంటల సాగుకు మూడు గంటల విద్యుత్ ఇస్తే సరిపోతుందని తెలంగాణ రైతులను అవమానపరిచేలా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ గుండేటి బాబు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చెన్నారావుపేట: రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పర్వతగిరిలో..

పర్వతగిరి : రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద బుధవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

దుగ్గొండిలో..

దుగ్గొండి : 24గంటల ఉచిత విద్యుత్ పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగం చేస్తోందన్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మండలంలోని 34 గ్రామ పంచాయతీల్లో రేవంత్ దిష్టి బొమ్మలు దహనం చేశారు. ఎంపీపీ కాట్ల కోమలభద్రయ్య, సుకినె రాజేశ్వర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ పార్టీల బాధ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల రాస్తారోకో

రాయపర్తి : 24గంటల విద్యుత్ వద్దంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండలకేంద్రంలోని వరంగల్, ఖమ్మం జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, సురేందర్‌రావు, రామచంద్రారెడ్డి, పూస మధు, వనజారాణి, సారంగం తదితరులు పాల్గొన్నారు.



పర్వతగిరిలో..



నర్సంపేట రూరల్: రాజపల్లిలో..



సంగెంలో..



గీసుకొండ: కొనాయమాకుల వద్ద..

జీపీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన



చెన్నారావుపేట: జీపీ కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు



నెక్కొండ: సమ్మెలో పాల్గొన్న జీపీ కార్మికులు

నర్సంపేట రూరల్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ సిబ్బంది బుధవారం అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. మండల జేఏసీ అధ్యక్షుడు పున్నం ఆనంద్, జీపీ కార్మికులు రాజేశ్వర్, మహేందర్, రమేష్, శ్రీను, కృష్ణ, కోటి, యాకుబ్, శ్రీశైలం, నర్సయ్య పాల్గొన్నారు.

వినూత్న రీతిలో కార్మికుల సమ్మె

నెక్కొండ : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తోందని ఆగ్రహించిన జీపీ కార్మికులు బుధవారం అర్ధనగ్నంగా సమ్మెలో పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు భూక్య నరేష్ మాట్లాడారు. జీపీ కార్మికులు శ్రీనివాస్, పాష, వెంకటేశ్వర్లు, కిషోర్, రాజు, వీరస్వామి, సాయిలు, రవి, దేవేందర్, మదార్, హైమా, సూరమ్మ, పుష్ప, రమ పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

ఖానాపురం : మండల కేంద్రంలో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులను ఆదుకోవాలి

చెన్నారావుపేట : జీపీ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా జీపీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. తాళ్లపెల్లి నర్సయ్య, మంద యాకయ్య, రమేష్, తప్పెట రమేష్, జీపీ కార్మికులు పాల్గొన్నారు.



రాయపర్తిలో..

జీపీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలి

గీసుకొండ : తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ ఉద్యోగులను పర్మనెంట్ చేయడంతో పాటు నెలకు రూ.30 వేల వేతనం ఇవ్వాలని కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రాంరెడ్డి డిమాండ్ చేశారు. పంచాయతీ ఉద్యోగులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రాయపర్తి : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలకేంద్రంలో జీపీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గూడెల్లి ఉప్పలయ్య మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో వెట్టిచాకిరి చేస్తున్నా ఉద్యోగ భద్రత, పనికి తగిన ఫలితంలేకుండా పోయిందన్నారు. మండల అధ్యక్షుడు లక్ష్మణ్, గారె ఉపేందర్, శ్రీను, మహాత్మ, రత్నాకర్, సంపత్, పద్మ, రాములు, ఎల్లయ్య, బాబు, రాజు, అఖిల్, రమ, బాలాజీ, మహేందర్, నరహరి, యాకయ్య, మల్లయ్య, వీరస్వామి, ఐత కోమల, నర్సమ్మ, యాకాంతం, మధు, కుమార్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న బ్యాంకర్లు

సంగెం : రైతుబంధు పెట్టుబడి డబ్బులు తీసుకోవడానికి వెళ్లిన రైతులను బ్యాంకర్లు ఇబ్బందులకు గురిచేస్తున్నారని అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఇస్మాయిల్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. రెండు రోజులుగా మండలంలోని గవిచర్ల గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ ఖాతాల్లో జమ అయిన రైతుబంధు డబ్బులు డ్రా చేసుకోవడానికి వచ్చిన రైతులకు నగదు లేదని చెప్పి తిప్పిస్తున్నాడని అన్నారు. రైతు బంధు డబ్బులతో క్రాప్ లోన్ రెన్యూవల్ చేసుకోవాలని ఒత్తిడి తెస్తున్నాడని ఆరోపించారు. పెట్టుబడి సీజన్ కావడం వల్ల రైతులకు ఇబ్బందులు లేకుండా రైతు బంధు డబ్బులు డ్రా చేసుకునేలా బ్యాంకులో నగదు నిల్వలు ఉంచాలని కోరారు.



బ్యాంకు వద్ద నిరీక్షిస్తున్న రైతులు

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



చెన్నారావుపేట: కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖానాపురంలో..



దుగ్గొండి: ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఉచిత విద్యుత్ విషయంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేసిన దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పలువురు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ మేరకు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. సాగుకు నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆయా మండల కేంద్రాల్లోని సబ్‌స్టేషన్‌ల ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు.అధికార పక్షం, ప్రతిపక్ష నాయకుడి దిష్టిబొమ్మ దహనం చేయడం చరిత్రలో లేదన్నారు. నిరసన కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



నర్సంపేట: సబ్‌స్టేషన్ ఎదుట ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి: ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



సంగెం: కాపులకనిపర్తి సబ్‌స్టేషన్ ఎదుట..



నల్లబెల్లిలో..



గీసుకొండ: కొనాయమాకుల వద్ద..



నల్లబెల్లి: గుండ్లపహాడ్‌లో..



పర్వతగిరిలో..

ఎమ్మెల్యే పెద్దికి సన్మానం



నర్సంపేట : నర్సంపేట ప్రాంతానికి మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్, కౌన్సిలర్లు శాలువాతో సత్కరించారు. అలాగే ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

జ్యూట్ బ్యాగుల పంపిణీ



రాయపర్తి : పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వాడొద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షులు వజినపల్లి శైలజ, ఏడీసీటీ లయన్ రేగూరి వెంకన్న పేర్కొన్నారు. బుధవారం లయన్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని సన్నూరులో గ్రామస్తులకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమిలో కొన్ని వేల సంవత్సరాల వరకు ప్లాస్టిక్ కరగదని.. ఏదైనా కొనాలి అనుకుంటే మీతో ఒక సంచి ఇంట్లో నుంచి తీసుకెళ్లాలని పర్యావరణంపై అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్‌పర్సన్ డాక్టర్ వి.శారద, ప్రధాన కార్యదర్శి శ్రీదేవిరెడ్డి, ట్రెజరర్ సోమరజిని, క్లబ్అడ్మినిస్ట్రేటర్ రేగూరి శ్రీదేవి, సభ్యులు కూన పద్మావతి, సర్పంచ్ నలమాస సారయ్య, పంచాయతీకార్యదర్శులు అనిల్, నర్సయ్య, లయన్ దారం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

మీసేవ నిర్వాహకుడిపై ఫిర్యాదు

సంగెం : మండలంలోని మొండ్రాయి గ్రామ మీసేవ నిర్వాహకుడిపై స్థానికుడు వీరగోని సారయ్య బుధవారం ఇన్‌చార్జ్ తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, ఎస్సై భరత్‌కు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి సమస్యతో మంగళవారం మీసేవ కేంద్రానికి వెళ్లగా నిర్వాహకుడు తూర్పాటి స్వామి ఫీజు కింద రూ.600 తీసుకోవడంతోపాటు ఆధార్ నంబర్‌తో వేలిముద్ర వేయాలని చెప్పాడని తెలిపారు. తనకు తెలియకుండానే తన అకౌంట్ నుంచి రూ.3వేలు డ్రా చేసుకుని నెల రోజుల తర్వాత పట్టా వస్తుందని చెప్పాడని అన్నారు. బ్యాంకుకు వెళ్లొద్దని చెప్పడంతో అనుమానం వచ్చి బ్యాంకుమిత్ర వద్ద తన అకౌంట్‌లో ఎంత ఉందని అడుగగా రూ.3 వేలు తీసుకున్నట్లు చెప్పాడని తెలిపారు. ఈవిధంగా పలువురి వద్ద అక్రమంగా డబ్బులు తీసుకుంటున్న స్వామిపై చర్య తీసుకుని న్యాయం చేయాలని కోరారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

వర్ధన్నపేట : రోడ్డుప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం కొత్తపల్లి శివారులో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోడూరు మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన కత్తి చిన్న హజరత్ బైక్‌పై వస్తున్నాడు. అన్నారం వైపు వెళ్తున్న టాటాఏస్ వాహనం కొత్తపల్లి శివారులో బైక్‌ను ఢీకొంది. ఈ ఘటనలో హజరత్‌కు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆయనను 108లో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

గుండెపోటుతో రేషన్ డీలర్ మృతి



పి.నరేష్(ఫైల్)

నల్లబెల్లి : గుండెపోటుతో రేషన్ డీలర్ మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన రేషన్‌డీలర్ పరికి నరేష్ (32) కుటుంబ సభ్యులు లాస్య ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. ఐదేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం కుటుంబ సభ్యులతో నరేష్ సంబురాలు చేసుకున్నారు. రాత్రి ఇంటికి చేరుకుని నిద్రపోయాడు. తెల్లారేసరికి గుండెపోటుతో మృతి చెందాడు. ఆయనకు భార్య అనూష, కుమార్తె ఉన్నారు. తహసీల్దార్ మంజుల, సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, రేషన్ డీలర్ల సంఘం బాధ్యులు బాధితుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నరేష్ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థికసాయాన్ని అందించారు. మండల అధ్యక్షుడు యార మధుకర్, ఎరుకొండ సదానందం, పోలుదాసరి భిక్షపతి, ఇంగ్లే శివాజీ, కక్కెర్ల యాదగిరి, బొమ్మకంటి రవి, జన్ను ప్రభాకర్, బసవయ్య, కొమ్మాలు, కృష్ణమూర్తి తదితరులు నివాళులర్పించారు.

అనారోగ్యంతో సర్వాపురం డీలర్..

నర్సంపేట రూరల్ : నర్సంపేట పట్టణంలోని సర్వాపురం గ్రామానికి చెందిన రేషన్‌డీలర్ దామోదర్ అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు. కాగా దామోదర్ మృతదేహంపై నర్సంపేట తహసీల్దార్ రాంమూర్తి పూలమాల వేసి నివాళులర్పించారు. రేషన్ డీలర్ల సంఘం, పద్మశాలీ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

రిమాండ్‌కు తరలింపు

నల్లబెల్లి : ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడి, బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన రేలకుంట గ్రామానికి చెందిన మూడు పద్మను తహసీల్దార్ మంజుల బుధవారం రిమాండ్‌కు తరలించాలని ఎక్సైజ్ పోలీసులను ఆదేశించారు. ఈమేరకు ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరి ఆమెను రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

వైభవంగా కోటమైసమ్మ బోనాలు



గీసుకొండ : మండలంలోని కోటగండి వద్ద ఉన్న కోటమైసమ్మ బోనాల పండుగను బుధవారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. వంచనగిరి గ్రామంలోని మహిళలు రెండు కిలోమీటర్ల మేర బోనాలతో తరలివెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. మాజీ ఎమ్మెల్యే కొండా సురేఖ, ఆమె మనవరాలు శ్రేష్ఠపటేల్ బంగారు బోనంతో తరలివెళ్లి కోటమైసమ్మకు బోనం సమర్పించారు. అంతకు ముందు గ్రామస్తులు అమ్మవారికి గొర్రెలు, మేకలను బలిచ్చారు. సురేఖ భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, గీసుకొండ ఎంపీపీ భీమగాని సౌజన్య, కాంగ్రెస్ నగర మహిళా నాయకురాలు స్వప్న, బొల్లం శివ పాల్గొన్నారు.